క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న ప్రకాష్‌రెడ్డి

బైరెడ్డిపల్లె: ఎం.కొత్తూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న నడి వీధి గంగమ్మ ఆలయ నిర్మాణానికి కర్ణాటక రాష్ట్రం సినిగపల్లెకు చెందిన ప్రకాష్‌రెడ్డి తనవంతు సాయంగా రూ.50వేల విరాళాన్ని గ్రామస్తులకు అందజేశారు. వెంకటేష్‌గౌడ, మణి పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశం రేపు

పుంగనూరు: మున్సిపాలిటీ సాధారణ సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించేందుకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు, సభ్యులు, ప్రతిఒక్కరూ తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

పలమనేరు సబ్‌రిజిస్ట్రార్‌గా సుబ్రమణ్యం



పలమనేరు: పలమనేరు సబ్ రిజిస్ట్రార్‌గా సుబ్రమణ్యం శనివారం విధుల్లో చేరారు. ఈయన నగరి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ విధుల్లో ఉన్న పద్మనాభరెడ్డి బదిలీపై చిన్నగొట్టిగల్లుకు వెళ్లారు.

టీటీడీనే డెయిరీ నిర్వహించాలి

సదుం: టీటీడీ ఆధ్వర్యంలోనే డెయిరీ నిర్వహించాలని బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ సూచించారు. మండలంలో శనివారం ఆయన మండలంలో తిరుమల పరిరక్షణ యాత్ర నిర్వహించారు. డెయిరీలో తయారు అయిన పదార్థాలనే లడ్డూ, శ్రీవారి నైవేద్యాలకు వినియోగించాలని కోరారు.

కుక్క కరిస్తే వెంటనే చికిత్స తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న మమతారాణి

పలమనేరు: వీధి కుక్కలు కరిస్తే వెంటనే సంబంధిత ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స తీసుకోవాలని స్థానిక ఏరియా ఆస్పత్రి సూపరిండెంటెంట్ డా.మమతారాణి సూచించారు. వరల్డ్ రేబిస్‌డేను స్థానిక ఆస్పత్రిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో వెటర్నరీ, విద్య వైద్యశాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సూపర్‌బజార్ మహాజన సభ

పలమనేరు: పట్టణంలోని బాలాజి కోఆపరేటివ్ సూపర్‌బజార్ 50వ మహాజన సభ నేడు మధ్యాహ్నం 3గంటలకు సూపర్‌బజార్‌లో జరుగుతుందని అధ్యక్షుడు ఆర్వీ బాలాజీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కమిటీ మెంబర్లు, షేర్‌హోల్డర్లు ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

మహనీయుడు జాషువా



జాషువాకు నివాళి

పలమనేరు: కులవ్యవస్థను కలంతో రూపుమాపిన మహనీయుడు జాషువా అని పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ షణ్ముగం పేర్కొన్నారు. స్థానిక కళాశాలలో గుర్రం జాషువా జయంతిని తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అధ్యాపకులు చిదంబరం, సుబ్బయ్యనాయుడు, కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇల్లు కట్టుకోండి బిల్లులిస్తాం!



బొమ్మిదొడ్డి లేఔట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు

పలమనేరు: మున్సిపాలిటీ పరిధిలో పక్కా గృహాల నిర్మాణాలు కొండెక్కిన కారణంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మన ఇల్లు..మనగౌరవం అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక బొమ్మిదొడ్డి కాలనీలో మున్సిపల్ అధికారులు హౌసింగ్ లబ్ధిదారులతో ర్యాలీ ఆపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే వివిధ దశల్లో ఆగిన ఇంటి పనులు నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. చేసిన పనులకు హౌసింగ్ ద్వారా బిల్లులందుతున్నాయని సూచించారు.

బాబుకు బుద్ధి ప్రసాదించు స్వామీ!

- తిరుమల లడ్డూపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం..
- లడ్డూ పవిత్రతను దెబ్బతీసేలా చంద్రబాబు వ్యవహార శైలి
- వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ పిలుపుతో ఆలయాల్లో పూజలు

తిరుమలేశుని కూటమి ప్రభుత్వం క్షుద్ర రాజకీయాలకు వాడుకోవడంపై వైఎస్సార్ సీపీ శ్రేణులు ఒక్కటయ్యాయి. టీటీడీపై అసత్య ప్రచారం చేస్తున్న కూటమి ప్రభుత్వంపై పోరుబాట పట్టాయి. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పాపపు వ్యాఖ్యలు రాష్ట్రానికి తగలకూడదని ఆలయాల్లో పూజలు పాపపు ప్రక్షాళన పూజలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుతో శనివారం ఆలయాలు గోవింద నామస్మరణాలతో మార్మోగాయి. చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించి...లడ్డూపై తప్పుడు ప్రచారం చేస్తున్న పాపాత్ములను శిక్షించాలని దేవుళ్లను వేడుకున్నారు.

పలమనేరు: ఏడుకొండలస్వామితో రాజకీయం చేస్తున్న చంద్రబాబుకు పుట్టగతులుండవని పలమనేరు వైఎస్సార్‌సీపీ నేతలు అన్నారు. పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం గోవందనామస్మరణల మధ్య పూజలు నిర్వహించారు. మాజీ ఏఎంసీ ప్రహ్లాద, మాజీ పట్టణ కన్వీనర్ మండీసుధా, రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రవి, కౌన్సిలర్లు శ్యామ్ సుందర్, శ్యామ్, హయాత్, ఆలయాల మాజీ చైర్మన్లు నరేష్, వీరభద్ర, గంగవరం, పెద్దపంజాణి మండలాలకు చెందిన నేతలు గిరిరాజారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కల్లూరు(పులిచెర్ల): మంగళంపేటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని తిరుమలకు రాకుండా చేయడం హేయమైన చర్యని తెలిపారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మండల కన్వీనర్ నాథమునిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముర్వత్ బాషా, నాగరాజ ప్రసాద్, ప్రతాప్‌రెడ్డి, గోవిందరెడ్డి, లక్ష్మీపతి, ఖాదర్‌వల్లి, మునస్వామి, క్రిష్ణమూర్తి, శివ, కలాం రఘునాథరెడ్డి, కేశవరెడ్డి, కోదండ, సైదులు, జాఫర్ హుస్సేన్ పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: టీటీడీపై దుష్ప్రచారం చేస్తున్న సీఎం చంద్రబాబుకు బుద్ధి ప్రసాదించాలని ప్రార్థించినట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కొత్తపల్లె శ్రీవారి పాదక్షేత్రంలో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు పూజలు చేశారు. జోగివారిపల్లెలో సర్పంచ్ అనితకుమారి, ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో పూజలు చేశారు. వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శివారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



కెనమాకులపల్లిలో పైజలు చేస్తున్న నేతలు

కుప్పంలో..

కుప్పం: కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులోని ఆర్‌కేఎం నగర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కౌన్సిలర్లు ప్రత్యేక పూజలు చేశారు. కూటమి ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించి తిరుమల పవిత్రత కాపాడాలని వారు వేడుకున్నారు. కుప్పం మున్సిపాలిటీ కౌన్సిలర్లు హఫీజ్, మునిరాజ్, మోహన్‌రాం, నాగరాజ్, రాజ్‌కుమార్, నేతలు చీలేపల్లి రవి, సునీల్, సారథి పాల్గొన్నారు.

పాపాల పుట్ట చంద్రబాబు

కుప్పంరూరల్: పాపాల పుట్ట చంద్రబాబు అని కుప్పం వైఎస్సార్‌సీపీ నేతలు అన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు మండల పరిధిలో రెండు చోట్ల సీఎం చంద్రబాబు నాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించాలని పాపాల ప్రక్షాళన పేరిట దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. అడవిబూదుగూరు పంచాయతీ ఎర్రగుట్టచేను వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వన్నికుల క్షత్రియ మాజీ చైర్మన్ వనిత భర్త శీను ఆధ్వర్యంలో పూజలు చేశారు. జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు జీవీ రవి ఆధ్వర్యంలో కుప్పం మండలం మోడల్ కాలనీ వద్ద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు మోహన్‌రామ్, మునిరాజు, రాజ్‌కుమార్, నాగరాజు, సునీల్, సారథి పాల్గొన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం: తిరుమల శ్రీవారి పవిత్ర ప్రసాదాలను అపవిత్రం చేసేలా తప్పుడు ప్రచారం చేసిన వారిని స్వామివారు శిక్షించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నేతలు పాప పరిహార పూజలు చేశారు. శనివారం కెనమాకులపల్లిలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో, చౌడంపల్లిలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో, ఎంకేపురంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. చౌడంపల్లిలో ఎంపీపీ వసుంధర ఆధ్వర్యంలో పూజలు చేశారు. కెనమాకులపల్లిలో సర్పంచ్ ఏవీ జయరాం, ఎంపీటీసీ రాజప్ప ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో నేతలు కోదండరెడ్డి, కృష్ణమూర్తి, జోనిరామ్మూర్తి, వెంకటాచలం, శంకరప్ప, యువరాజు, అశ్వతబాబు, ఎస్ నాగరాజు పాల్గొన్నారు. ఎంకేపురంలో శనివారం రాత్రి స్థానిక సర్పంచ్ గజ్జలమోహన్, ఎంపీటీసీ సులోచనమ్మ ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో నేతలు ప్రభాకర రెడ్డి, బాబా, గజ్జల రమేష్, అమరనాథరెడ్డి పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం వైఎస్సార్‌సీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబునాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ అంజిబాబు, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, నేతలు రవిచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, నాగభూషణరెడ్డి, లక్ష్మీనర్సయ్య, రమేష్‌బాబు, ఓబుల్‌రెడ్డి, రఘురామిరెడ్డి, హరీష్, కల్యాణ్, శేఖర్, ఓబులేసు, అమర, పెద్దబ్బ, జీవన్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.



పలమనేరులోని వేంకటేశ్వరుని ఆలయంలో పూజలు



మంగళంపేటలో నేతల పూజలు



చౌడేపల్లెలో నాయకుల పూజలు



చౌడంపల్లిలో ..



కుప్పంలో..



ఎర్రగుట్టచేను వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



కుప్పంలో..



ఎంకేపురంలో..

అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

పలమనేరు: పలమనేరు ఆర్డీఓ కార్యాలయంలో మూడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్, మినీ అంగన్‌వాడీ, హెల్పర్ పోస్టులకు శనివారం ఆర్డీఓ మనోజ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. పలమనేరు, బంగారుపాళెం, పుంగనూరు ప్రాజెక్టుల పరిధిలోని ఎనిమిది పోస్టులకు సంబంధించి 21మంది ఇంటర్వ్యూకు హాజరైనట్టు వారు తెలిపారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ, ఐసీడీఎస్ పీడీ, మూడు ప్రాజెక్టుల సీడీపీఓలు హాజరయ్యారు.



ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్న అధికారులు

విద్యార్థులు సేవ అలవరుచుకోవాలి

కుప్పంరూరల్: విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవరుచుకోవాలని హాకింగ్ ఇంటర్‌నేషనల్ స్కూల్ చైర్మన్ హఫాజ్ అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో వరద బాధితుల కోసం సేకరించిన రూ.54,900 విరాళాన్ని అధికారులకు అందజేశారు. చైర్మన్ హఫీజ్ మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మానవ ధర్మమని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అరుణసింగ్‌చౌహాన్, కిండర్‌గార్టెన్ కోఆర్డినేటర్ నదియ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విరాళాలు అందించే కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు

మోడల్ మార్కెట్ స్థలానికి సర్వే

పలమనేరు: పట్టణ సమీపంలోని క్యాటిల్‌ఫామ్ వద్ద మార్కెటింగ్ శాఖ నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్‌కు సర్వే అధికారులు శనివారం భూమి హద్దులు చూపి మార్కింగ్ చేశారు. శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన ఇక్కడి పశుపరిశోధన స్థానానికి చెందిన 33 ఎకరాల భూమిని మార్కెట్‌కోసం కేటాయించిన విషయం తెలిసిందే. ఈ భూమిని గంగవరం మండల సర్వేయర్ రవి రోవర్ సర్వే ద్వారా హద్దులను గుర్తించారు. యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.శ్రీలత, అధ్యాపకులు వేణు, ఇక్కడి సైంటిస్టులు భారతి, అరుణ, మార్కెటింగ్‌శాఖ డీఈ హరినారాయణ రెడ్డి, స్థానిక మార్కెట్ సెక్రటరీ సంజీవకుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ రాము పాల్గొన్నారు.

పరమహంస స్కూలుకు డైనమిక్ అవార్డు

శాంతిపురం: కుతేగౌనిపల్లి వద్ద ఉన్న శ్రీపరమహంస యోగానంద విద్యాలయకు ప్రతిష్టాత్మక డైనమిక్ స్కూల్స్ 2024 అవార్డు దక్కింది. గత 18 ఏళ్లుగా 10వ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత, ఉత్తమ క్యాంపస్ నిర్వహణలకు అవార్డు వచ్చినట్టు ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ తెలిపారు. ఎడ్యుకేషన్ న్యూస్ నెట్‌వర్క్ సంస్థ శనివారం హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందజేసినట్లు ఆయన చెప్పారు. వివిధ రాష్ట్రాల్లోని 200 పైగా పాఠశాలలతో పోటీపడి ఈ అవార్డును సాధించిన పాఠశాల సిబ్బందిని విద్యాలయ చైర్మన్ గోపాల్ జి.అగర్వాల్ అభినందించారు.



అవార్డును అందుకుంటున్న ప్రిన్సిపల్

3 నుంచి నవరాత్రి ఉత్సవాలు

వి.కోట: స్థానిక దుర్గానగర్‌లోని దుర్గామాత ఆలయంలో అక్టోబర్ 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ దామోదర్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో 10వ తేదీ దుర్గాష్టమి రోజు 3,033 పాల కలశాలతో మహిళలు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తారని తెలిపారు.

జాషువా సాహిత్యాన్ని చదవాలి

గంగవరం: గుర్రం జాషువా సాహిత్యాన్ని నేటి యువత చదవాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక అధ్యక్షుడు తులసినాథంనాయుడు అన్నారు. జాషువా 129వ జయంతి సందర్భంగా శనివారం కీలపట్ల ప్రాథమిక పాఠశాలలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. హెచ్‌ఎం దామోదరం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుంగనూరు: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉర్దూ హైస్కూల్‌లో జాషువ జయంతి వేడుకలు నిర్వహించారు. హెచ్‌ఎం నకివుల్లాఖాన్ ఆధ్వర్యంలో భాషా పండితులు వెంకటపతి, రెడ్డెప్పరెడ్డి ఆధ్వర్యంలో జాషువ చిత్రపటానికి నివాళులర్పించారు.



పుంగనూరులో జాషువ జయంతి వేడుకలు

మానిటరింగ్ సమావేశాలను నిర్వహించాలి

పలమనేరు: పున్నయ్య కమిటీ సిఫారసుల మేరకు ప్రతి మండలంలోనూ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశాలను నిర్వహించాలని స్థానిక తహసీల్దార్ ఇన్బునాథన్‌కు మానవహక్కుల సంస్థ నిర్వాహకులు డీవీ మునిరత్నం శనివారం ఓ వినతిపత్రాన్ని అందజేశారు. ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు, ప్రభుత్వం ద్వారా వారికందే సంక్షేమ పథకాలు, వారి సమస్యల సాధనకు ఈ మీటింగులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. సుబ్రమణ్యం, శివన్న, మనోహర్, ఆనంద పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి



జాషువా, భగత్‌సింగ్ చిత్రపటాలకు నివాళి

పెద్దపంజాణి: మండలంలోని నాగిరెడ్డిపల్లి ఎంపీయూపీ పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్, సుప్రసిద్ధ తెలుగుకవి గుర్రం జాషువా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ తెలుగు పండితులు బట్ట దేవదానం రచించిన వ్యాకరణ బోధన పుస్తకాలను పిల్లలకు ఉచితంగా అందించారు. హెచ్‌ఎం బాబురెడ్డి, ఉపాధ్యాయులు మీనాక్షి, వాణిశ్రీ, మాధవన్ పాల్గొన్నారు.

ఎంఎఫ్‌సీలో స్వచ్ఛతా హీ సేవ



శుభ్రం చేస్తున్న విద్యార్థులు

కుప్పం: స్థానిక ఎంఎఫ్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛతా హీ సేవ-2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులోభాగంగా కళాశాల ప్రాంగణం చుట్టూ శుభ్రం చేశారు. ప్రిన్సిపల్ వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళం



సీఎంకు డీడీని అందజేస్తున్న నేతలు

పలమనేరు: రాష్ట్రంలోని పిరమళై కలర్ కులస్తుల ద్వారా సేకరించిన విరాళాల రూ.50,116 డీడీని వారు విజయవాడ వరద బాధితుల సాయంకోసం సీఎం చంద్రబాబుకు విజయవాడలో అందజేసినట్లు తెలిపారు. ఇందులో ఆ సంఘ కృష్ణా జిల్లా, కడప, పల్నాడు, ప్రకాశం జిల్లాల నేతలు సౌందర్ రాజ్, నటరాజన్, వెంకటేష్, కుమార్, కుప్పం నేత శివతేవర్ పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా కోనేటిరాయుని పవిత్ర ప్రతిష్ట

గంగవరం: టీటీడీ అనుబంధ కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామి ఆలయంలో స్వామివారి పవిత్రోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం ఉదయం పవిత్ర ప్రతిష్ఠ, సాయంత్రం కుంభారాధనం, హోమాలు వైభవంగా నిర్వహించారు. పెరటాసి రెండవ శనివారం సందర్భంగా బెంగళూరుకు చెందిన గానసుధా సంగీతశాల ఆధ్వర్యంలో అన్నమాచార్య సంకీర్తాలాపన చేశారు. ప్రతి శనివారం ఈ ఆలయానికి తిరుమల నుంచి 500 లడ్డూ ప్రసాదాలు వస్తాయని టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నీరుకుండ గజేంద్ర తెలిపారు. టీటీడీ కంకణంభట్రా ఏకే నరసింహాచార్యులు బృందం, ఆలయ అర్చకులు దేవరాజాచార్యులు పాల్గొన్నారు.



శ్రీకోనేటిరాయస్వామివారి పవిత్రప్రతిష్ట

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

రొంపిచెర్ల: స్వర్ణాంధ్రప్రదేశ్-2047పై విద్యార్థులకు మండలస్థాయి వక్తృత్వ, వ్యాసరచన పోటీలను రొంపిచెర్ల ఉర్దూ ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్లు ఎంపీడీఓ రెడ్డెప్పచ్చారి శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని, దేశాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలస్థాయిలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసినట్లు తెలిపారు. ఎంఈఓ శ్రీనివాసులు, హెచ్‌ఎం లోకనాథ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న అధికారులు

కుక్కకాటుకు ఇంజక్షన్ వేసుకోవాలి



రొంపిచెర్లలో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది రేబిస్ నివారణపై అవగాహన

రొంపిచెర్ల: కుక్క కరిచిన వెంటనే ఇంజక్షన్ వేసుకోవాలని రొంపిచెర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి దినేష్‌కుమార్ నాయక్ అన్నారు. ఆయన శనివారం రేబిస్ డే సందర్భంగా గ్రామ సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కుక్క కాటుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంజెక్షన్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సీహెచ్‌ఓ కాంతమ్మ, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సూపర్‌వైజర్ పంకజ, పంచాయతీ కార్యదర్శి నాగరాజ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె: స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం రేబిస్ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి విజయ్‌చంద్ర మాట్లాడుతూ కుక్క కరిచిన వెంటనే సబ్బు, వేడి నీళ్లతో వెంటనే గాయాన్ని శుభ్రం చేయాలన్నారు. పీహెచ్‌సీలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి హనుమంతరావు రికార్డులు పరిశీలించారు. సీహెచ్‌ఓ అనూరాధ, ఫార్మసిస్ట్ సారామతి, సూపర్‌వైజర్ గోపి, ఆరోగ్యసిబ్బంది మాధవి, సరస్వతి, నాగవేణి, చిన్నమ్మ పాల్గొన్నారు.

మన ఇల్లు..మన గౌరవంపై అవగాహన

పెద్దపంజాణి: మండలంలోని కోగిలేరు గ్రామ పంచాయతీ సమీపంలోని హౌసింగ్ కాలనీలో శనివారం మన ఇల్లు..మన గౌరవం కార్యక్రమంపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీఓ అబ్దుల్‌రహీం మాట్లాడుతూ త్వరితగతిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. సర్పంచ్ రమేష్‌బాబు, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ చిన్నరెడ్డెమ్మ, హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, పీఎస్ మహేశ్వర్ పాల్గొన్నారు.



సభ్యురాలికి రుణ మంజూరు పత్రం ఇస్తున్న ప్రజాప్రతినిధులు